# ఎండిన ఎముకల లోయ

## పరిశుద్ధాత్ముడు మనలనెలా నూతన పరుస్తాడో పిల్లలకు వివరించండి

**ప్రార్థన :** "ప్రభువా, యేసుతో నిత్యం మహిమలో జీవించగలుగునట్లు నీవు యేసు నామమున మరణం నుండి లేపుతావన్న నిశ్చయతను మా పిల్లలకు కలిగించు."

ఈ క్రింది వాటి నుండి ఏ అంశాన్నైనా పిల్లల - అభ్యాసం కొరకు ఎన్నుకొండి.

ఎండిన ఎముకలతో నిండిన లోయను గూర్చి యెహెజ్కేలు ప్రవక్తకు దేవుడిచ్చిన దర్శనం గూర్చి ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయి లేదా టీచర్ చదివి వినిపించవచ్చు లేదా కథవలె కంఠతా చెప్పవచ్చు. (యెహెజ్కేలు 37:1-14) తాను వారిని రక్షిస్తానన్న నిశ్చయతను దేవుడు ఇశ్రాయేలు ప్రజలలో ఎలా కలిగించాడో, యెహెజ్కేలు ప్రవక్త ద్వారా ఏమని వాగ్దానం చేశాడో జాగ్రత్తగా గమనించమని ముందుగా పిల్లలకు చెప్పండి.



కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. *(అవసరమైతేనే మీరు జవాబులు చెప్పండి)*

- ఎముకలతో నిండిన లోయను ఎవరు ప్రవక్తకు చూపించారు?

  *జవాబు : మొదటి వచనం చూడండి.*

- యెహెజ్కేలు ఎముకలకు ప్రవచించినప్పుడు అతడేం విన్నాడు?

  *జవాబు : 7వ వచనం చూడండి.*

- దేవుని ఊపిరి ఎముకలలో ఏం కలిగించింది?

  *జవాబు : 10వ వచనం చూడండి.*

- ఎముకలు ఎవరికి ప్రతినిధులుగా ఉన్నాయి?

  *జవాబు : 11వ వచనము చూడండి. అవి ఆయన ప్రజల యొక్క ఎముకలు.*

- తన ప్రజలు తిరిగి జీవించగలుగునట్లు వారికి ఏమిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు?

  *జవాబు : 14వ వచనం చూడండి.*

**కథలోని కొన్ని భాగాలను నాటికగా ప్రదర్శించండి.**

- ఈ నాటికను ప్రదర్శించడానికి ఆరాధనను నడిపించే నాయకునితో కలిసి ఏర్పాట్లు చేయండి.
- నాటికను తయారు చేయడంలో పిల్లలతో మీ సమయం గడపండి.

- కథనంతా ప్రదర్శించనవసరంలేదు.
- **పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథను క్లుప్తంగా చెప్పాలి. పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.

  **దేవుని స్వరం.**

  **యెహెజ్కేలు.**
- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

  **ఎముకలు :** పిల్లలు కళ్ళు మూసుకొని నేలమీద పడుకోవాలి.

  **గాలి.**

## ఎండిన ఎముకలను గూర్చిన దర్శనం

**కథకుడు :** యెహెజ్కేలు 37:1–14లోని దర్శనాన్ని క్లుప్తంగా వివరించి “దేవుడేమంటున్నాడో వినండి” అనాలి.

**దేవుని స్వరం :** యెహెజ్కేలూ, నా ప్రజల భవిష్యత్తును నీకు చూపించబోతున్నాను. ఎముకలతో నిండిన ఈ లోయను చూడు. ఈ ఎముకలు తిరిగి జీవిస్తాయని అనుకొంటున్నావా?

**యెహెజ్కేలు :** అది నీకు మాత్రమే తెలుసు ప్రభువా.

**దేవుని స్వరం :** నేను ఈ ఎముకలన్నింటిని కూర్చి వాటికి ప్రాణమిస్తానని వారితో చెప్పు.

**యెహెజ్కేలు :** ఎండిన ఎముకలారా మీరు తిరిగి బ్రతుకుతారు.

**ఎముకలు :** శబ్దంచేస్తూ దగ్గరికి చేరుతాయి (పిల్లలు కళ్ళు మూసుకొనే దగ్గరికి జరగాలి. ఎముకలు కదిలినప్పుడు కలిగే శబ్దం చేయాలి)

**యెహెజ్కేలు :** ఇప్పుడు దేవుడు మీలోకి తన ఊపిరినూదుతాడు. మీరు బ్రతుకుతారు. గాలీ నీవు వీరిమీద బలంగా వీచాలి.

**గాలి :** ఎముకల మీద బలంగా వీచాలి.

**ఎముకలు :** ఎగిరి నిటారుగా సైనికులవలె నిలబడాలి. “దేవుడే మాకు జీవమిచ్చాడు. సర్వశక్తిమంతుడైన దేవునికి స్తుతులు ఆయన తనతో పాటు నిత్యం జీవించడానికి చనిపోయిన వారిని తిరిగి లేపుతాడు” అని గట్టిగా చెప్పాలి.

**కథకుడు :** నాటికను ప్రదర్శించడంలోసహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలిపాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగవచ్చు.

**ప్రశ్న :** భవిష్యత్తులో నెరవేరబోయే మరే వాగ్దానాలను దేవుడు మనకిచ్చాడు? (పిల్లలు లేదా పెద్దల ఉదాహరణలతో వివరించవచ్చు)

ఎముకలు లేక అస్థి పంజరము యొక్క పెద్ద పటమును గీయవచ్చు.

- పెద్ద పటమును పెద్ద ముక్కలుగా చేసి, పిల్లలు వాటిని ఒక చిక్కు సమస్యగా మరలా ఆ పటమును కలుపునట్లుగా చేయుము.
- పిల్లలు ఆ పటమును కాపీ చేయవచ్చు.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయము చేయవలెను.
- పిల్లలు వారి పటములను ఆరాధన సమయమందు లేక గృహములో పెద్దలకు చూపించవచ్చు.
- ఎంత చెడ్డవారైనా, దేవుని ఆత్మ ఎలా ఒక వ్యక్తిని మార్చునో వివరిస్తున్నట్లు ఆఎముకలు చూపుచున్నవని తెలియచేయాలి.

- మనము చనిపోయినను బ్రదుకుదుమని, మహిమలో నిరంతరము ఆయనతో వుంటామని ఆ ఎముకలు మనకు జ్ఞాపకము చేయుచున్నవి.



- మనం కేవలం యేసు ద్వారా మాత్రమే నిత్యజీవం పొందగలం. ఎందుకంటే కేవలం ఆయన మాత్రమే మనస్థానంలో ఉండి మనం చెల్లించవల్సిన మూల్యం చెల్లించి మన అవమానాన్ని తాను భరించాడు. గనుక ఆయనతో పాటు మనలను నిత్యం జీవించేలా చేయడానికి మరణం జయించి తిరిగి లేచాడు. మరియు మనం అనుసరించడానికి ఒక మార్గం ఏర్పరిచాడు.

2వ దినవృత్తాంతములు 7:14 కంఠస్థం చేయండి.

**కవిత :** యిర్మియా 31:33, 34 వచనాలను ఇద్దరు పిల్లలు కంఠతా చెప్పాలి.

పెద్ద పిల్లలు పద్యాలు, కవితలు, పాటలు లేదా నాటికల రూపంలో పరిశుద్ధాత్ముడు మనకు ఎలా జీవం ఇస్తాడో వివరించాలి.

**ప్రార్థన :** "ప్రభువా! ఎండిన ఎముకలు లేచి తిరిగి ప్రాణంతో నడవగలుగునట్లు కేవలం నీవు మాత్రమే చేయగలవు. మేం మరణించిన తర్వాత మాలో జీవవాయువును ఊదుతావు. మేము మా పాపాలతో ఆత్మీయంగా మరణించాము కాని నీవు మాకు నిత్యముండే పరిశుద్ధమైన క్రొత్త జీవితాన్నిచ్చావు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net